ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

బుధవారం 06-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 324 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## విద్యార్థులకు అలర్ట్

### ఏపీ పాలిసెట్ 2026 ఫలితాలు విడుదల




**న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు అధికారికంగా విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,63,008 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, అందులో 1,48,950 మంది ఉత్తీర్ణత సాధించారని మంత్రి లోకేష్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా వెల్లడించారు.సుమారు 91.37 శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అవ్వడం విశేషం.

## బెంగాల్ రాజకీయాల్లో నవ శకం

### ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార తేదీ ప్రకటించిన బీజేపీ




**న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. రెండు విడతల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 4న విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించడంతో, కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తం ఖరారైంది. మే 9వ తేదీన పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన, బెంగాల్ ప్రజలు మార్పును కోరుకున్నారని, మే 9న కొత్త శకం ప్రారంభం కానుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయంతో ఇప్పుడు అందరి దృష్టి 'ముఖ్యమంత్రి ఎవరూ?' అనే అంశంపైనే నెలకొంది.

## టీడీపీ మహానాడు వేదిక, తేదీలు ఫిక్స్




## దేశంలో తగ్గుతున్న మాతృ మరణాలు

### తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నం




**న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం):** దేశవ్యాప్తంగా మాతృ మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్) గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, ఆసుపత్రి ప్రసవాల పెంపు వంటి చర్యల వల్ల ఈ సానుకూల ఫలితాలు వస్తున్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. తాజాగా విడుదలైన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) బులిటెన్ 2021-23 ప్రకారం.. దేశంలో ప్రస్తుతం ప్రతి లక్ష సజీవ జననాలకు మాతృ మరణాల రేటు 88కి చేరింది. గతంలో ఇది 93గా ఉండేది. అయితే దేశవ్యాప్తంగా తగ్గుదల ఉన్నప్పటికీ, తెలంగాణలో మరణాలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

తెలంగాణలో పరిస్థితి..

దక్షిణాది రాష్ట్రాలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ మెరుగైన ఫలితాలను సాధించింది. ఏపీలో 2019-21లో 46గా ఉన్న ఎంఎంఆర్.. 2021-23 నాటికి 30కి తగ్గడం విశేషం. అయితే తెలంగాణలో మాత్రం గత మూడేళ్లుగా ఈ సంఖ్యలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. 2019-21లో 45గా ఉన్న ఎంఎంఆర్, 2020-22లో 50కి, 2021-23 నాటికి 59కి పెరిగింది. కేరళలో 30, తమిళనాడులో 35, కర్ణాటకలో 68గా మాతృ మరణాల రేటు నమోదైంది.

## ఆంధ్రప్రదేశ్‌కు తీపికబురు

### దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు అధికారిక హోదా




**న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో తీపి కబురు చెప్పింది. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఇవాళ విడుదల చేసింది. దీంతో ఈ జోన్ ఏర్పాటుపై ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయి, అధికారిక హోదా లభించింది. విశాఖపట్నం కేంద్రంగా ఈ జోన్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లు కొత్త జోన్ పరిధిలోకి వస్తాయి. ఈ జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్రతో పాటు ఏపీలోని మిగిలిన ప్రాంతాలకు రైల్వే సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, కొత్త రైళ్లు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కానుంది.

## ఈసీ సంచలన నిర్ణయం

### 'ఫాల్తా' ఎన్నిక రద్దు, మే 21న రీ పోలింగ్




**న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం):** కేంద్ర ఎన్నికల సంఘం సంచలన కీలక నిర్ణయం తీసుకున్నది. పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన పోలింగ్‌ను రద్దు చేస్తూ మే 21న మొత్తం 285 పోలింగ్ స్టేషన్లలో రీ పోలింగ్ నిర్వహించేందుకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎండల నుంచి ఉపశమనం

### దేశవ్యాప్తంగా వర్షాలు, వడగళ్ల హెచ్చరిక




## రైతుల ఖాతాల్లోకి డబ్బులు

- కొనుగోళ్లు వేగవంతం
- భారీ ధాన్యం సేకరణ
- కోట్లలో నగదు జమ
- అధికారులతో సమీక్ష
- వర్షాలపై హెచ్చరిక
- తడిసిన ధాన్యానికి ఊరట
- కేంద్రాల్లో సౌకర్యాలు
- టార్పాలిన్ సిద్ధం
- దళారీలకు నో ఎంట్రీ
- లారీ సమస్యకు పరిష్కారం
- రైతుకు పూర్తి భరోసా



**న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం):** తెలంగాణలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో.. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం (మే 4) సచివాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1.84 లక్షల మంది రైతుల నుండి సుమారు 14.40 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రైతుల ఖాతాల్లో రూ. 2,001.96 కోట్లను ఇప్పటికే జమ చేశామని, చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూస్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచాలని, రైతులకు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తయిన తర్వాత రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయిన సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు.. రాబోయే మూడు నాలుగు రోజుల్లో వర్ష సూచన ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. రైతు పండించిన పంట కళ్లముందే వర్షార్పణం కాకూడదని.. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సరిపడా టార్పాలిన్ కవర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వర్షానికి తడిసిన ధాన్యం విషయంలో నిబంధనలు సడలించి, వాటిని వెంటనే పారాబాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మిగతాది 2 లో..

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 06-05-2026

## ఈసీ సంచలన నిర్ణయం..
## 'ఫాల్తా' ఎన్నిక రద్దు, మే 21న రీ పోలింగ్

న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): కేంద్ర ఎన్నికల సంఘం సంచలన కీలక నిర్ణయం తీసుకున్నది. పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన పోలింగ్‌ను రద్దు చేస్తూ మే 21న మొత్తం 285 పోలింగ్ స్టేషన్లలో రీ పోలింగ్ నిర్వహించేందుకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మే 24న ఓట్ల లెక్కింపును నిర్వహించనున్నారు. అయితే, ఏప్రిల్ 29న జరిగిన పోలింగ్ సందర్భంగా ఫాల్తాలో పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నేరాలు జరిగాయని ఈసీ పేర్కొంది. రిగ్గింగ్, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రజాస్వామ్య ప్రక్రియను అణచివేయడం వంటి తీవ్రమైన ఆరోపణలను పరిశీలించిన అనంతరం, నిష్పాక్షికమైన ఎన్నికల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

## బెంగాల్ రాజకీయాల్లో నవ శకం
### ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార తేదీ ప్రకటించిన బీజేపీ

న్యూస్ డెస్క్, 04 మే (ఇది కద నిజం): పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. రెండు విడతల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 4న విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించడంతో, కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తం ఖరారైంది. మే 9వ తేదీన పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన, బెంగాల్ ప్రజలు మార్పును కోరుకున్నారని, మే 9న కొత్త శకం ప్రారంభం కానుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయంతో ఇప్పుడు అందరి దృష్టి 'ముఖ్యమంత్రి ఎవరూ?' అనే అంశంపైనే నెలకొంది. సీఎం రేసులో ప్రధానంగా ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి పేరు బలంగా వినిపిస్తోంది. భవానీపూర్ నియోజకవర్గంలో మమతా బెనర్జీపై ఘన విజయం సాధించడంతో ఆయన గ్రాఫ్ అమాంతం పెరిగింది. ఆయనతో పాటు మాజీ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ ఘోష్, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, సమిక్ భట్టాచార్య పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఇతర అగ్రనేతలతో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటారని, ఒక కొత్త ముఖాన్ని కూడా తెరపైకి తెచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఎండల నుంచి ఉపశమనం
## దేశవ్యాప్తంగా వర్షాలు, వడగళ్ల హెచ్చరిక



న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): ప్రచండ భానుడి ప్రతానికి బ్రేక్ పడనుంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో రానున్న 2 రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. పశ్చిమ హిమాలయ ప్రాంతాల్లో ఏర్పడిన వాతావరణ మార్పుల వల్ల ఉత్తర, మధ్య భారత దేశంలో ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా మే నెలలో సాధారణం కంటే ఎక్కువ ఎండలు ఉంటాయని భావించినప్పటికీ, ఈ తాజా వర్ష సూచన ప్రజలకు పెద్ద ఊరటనిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో కూడా అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

వడగళ్ల వాన హెచ్చరిక..

ఉత్తరాదిలోని కొన్ని రాష్ట్రాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, పొలాల్లో ఉన్న పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వడగళ్ల వాన కురిసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## టీడీపీ మహానాడు వేదిక, తేదీలు ఫిక్స్




న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షికోత్సవ సభ 'మహానాడు' వేదిక ఎట్టకేలకు ఖరారైంది. నెల్లూరులోని ఇఫ్కో కిసాన్ సెజ్ భూములలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కీలక నాయకులు ఈ సభకు హాజరు కానున్నారు. రాబోయే రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై ఈ వేదికగా చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు.

వాస్తవానికి ఈ మహానాడు సభలను గతంలోనే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అనివార్య కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చాయి. వివిధ రాజకీయ సమీకరణాలు, ఇతర సాంకేతిక కారణాలతో వాయిదా పడిన ఈ సభలను, ఇప్పుడు నెల్లూరు వేదికగా పక్కా ప్రణాళికతో నిర్వహించేందుకు టీడీపీ సిద్ధమైంది. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వేదిక ఖరారు కావడంతో నెల్లూరు జిల్లా టీడీపీ నేతలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ మహానాడు ద్వారా పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని నాయకత్వం భావిస్తోంది.

## ఆంధ్రప్రదేశ్‌కు తీపికబురు
## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు అధికారిక హోదా



న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో తీపి కబురు చెప్పింది. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మంగళవారం విడుదల చేసింది. దీంతో ఈ జోన్ ఏర్పాటుపై ఉన్న అన్ని అడ్డంకులు తొలిగిపోయి, అధికారిక హోదా లభించింది. విశాఖపట్నం కేంద్రంగా ఈ జోన్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లు కొత్త జోన్ పరిధిలోకి వస్తాయి. ఈ జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్రతో పాటు ఏపీలోని మిగిలిన ప్రాంతాలకు రైల్వే సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, కొత్త రైళ్లు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కానుంది.

అదేవిధంగా త్వరలోనే విశాఖలో జోనల్ కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ జోన్ కార్యకలాపాలకు కీలక అధికారుల నియామకం ఇప్పటికే కంప్లీట్ చేశారు. ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్, ప్రిన్సిపల్ చీఫ్ ఫైనాన్షియల్ అధికారుల నియామకం పూర్తయింది. ఇతర డివిజన్ల నుంచి ఆప్షన్లు కోరగా 3 వేల మంది విశాఖ జీఎం కార్యాలయం పరిధిలో పనిచేయనున్నారు.

# రైతుల ఖాతాల్లోకి డబ్బులు



న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): తెలంగాణలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో.. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం (మే 4) సచివాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1.84 లక్షల మంది రైతుల నుండి సుమారు 14.40 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రైతుల ఖాతాల్లో రూ. 2,001.96 కోట్లను ఇప్పటికే జమ చేశామని, చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూస్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచాలని, రైతులకు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తయిన తర్వాత రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయిన సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు.. రాబోయే మూడు నాలుగు రోజుల్లో వర్ష సూచన ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. రైతు పండించిన పంట కళ్లముందే వర్షార్పణం కాకూడదని.. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సరిపడా టార్పాలిన్ కవర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వర్షానికి తడిసిన ధాన్యం విషయంలో నిబంధనలు సడలించి, వాటిని వెంటనే పారాబాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి వెల్లడించారు. ఎన్నికల హామీలో భాగంగా రూ. 2 లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను దశలవారీగా అమలు చేస్తూ రైతులకు రుణ విముక్తి కలిగిస్తోందన్నారు. దీంతో పాటు, సాగు పెట్టుబడి కోసం ప్రతి ఎకరాకు ఆర్థిక సాయం అందించే పథకాలను మరింత పటిష్టం చేస్తోందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దళారీల ప్రమేయం లేకుండా.. కనీస మద్దతు ధర నేరుగా రైతులకు అందేలా ప్రభుత్వం పారదర్శకమైన ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తోందన్నారు.

ఇక రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి హరిచందనలతో చర్చించిన మంత్రి.. ధాన్యం తరలింపులో లారీల కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాల ఇంఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని కోరారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు అన్నదాతకు భరోసానిస్తాయని, వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా కొనుగోళ్లు నిరంతరాయంగా సాగుతాయని మంత్రి భరోసా ఇచ్చారు.

## దేశంలో తగ్గుతున్న మాతృ మరణాలు తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నం

మొదటి పేజీ తరువాయి

19-21లో 45గా ఉన్న ఎంఎంఆర్, 2020-22లో 50కి, 2021-23 నాటికి 59కి పెరిగింది. కేరళలో 30, తమిళనాడులో 35, కర్ణాటకలో 68గా మాతృ మరణాల రేటు నమోదైంది. కాగా.. దేశంలో మాతృత్వ మరణాలు తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో కేరళ (30), ఆంధ్రప్రదేశ్ (30), తమిళనాడు (35) టాప్ త్రీలో ఉన్నాయి. ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఒడిశా (153), ఛత్తీస్‌గఢ్ (146), మధ్యప్రదేశ్ (142) మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఉత్తర్ ప్రదేశ్(141), అస్సాం (110), బిహార్ (104), పశ్చిమ బెంగాల్ (104), ఉత్తరాఖండ్ (91), పంజాబ్ (90), హర్యానా (89)లు జాతీయ సగటు కంటే ఎక్కువగా మాతృ మరణాల రేటును కలిగి ఉన్నాయి.

మాతృ మరణం అంటే?

వైద్య పరిభాషలో మాతృ మరణం అంటే కేవలం ప్రసవ సమయంలో జరిగే మరణం మాత్రమే కాదు. గర్భధారణ సమయం నుంచి ప్రసవమైన 42 రోజుల వరకు గర్భసంబంధిత ఆరోగ్య సమస్యల వల్ల సంభవించే మరణాలను మాతృ మరణాలుగా పరిగణిస్తారు. ప్రసవ సమయంలో నిపుణులైన సిబ్బంది అందుబాటులో ఉండటం (ఎస్బీఏ), నాణ్యమైన ముందస్తు వైద్య పరీక్షలు (ఏఎన్సీ) ఈ మరణాలను అరికట్టడంలో కీలకం. అందుకోసమే కేంద్ర ప్రభుత్వం గర్భధారణ సమయం నుంచి ప్రసవం వరకు తల్లులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆసుపత్రుల్లోనే ప్రసవాల ద్వారా మాతృత్వ మరణాలు తగ్గించవచ్చనే ఉద్దేశంతోనే అనేక పథకాలను ప్రవేశపెడుతూ వస్తోంది.

అండగా నిలుస్తున్న కేంద్ర పథకాలు..

మాతృ మరణాలను తగ్గించి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను (ఎస్డీజీ) చేరుకోవడానికి కేంద్రం పలు పథకాలను అమలు చేస్తోంది. జననీ సురక్షా యోజన (జేఎస్‌వై) జననీ శిశు సురక్ష కార్యక్రమం (జేఎస్ఎస్కే) ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత ప్రసవాలు, మందులు, రవాణా, నగదు ప్రోత్సాహకాలు అందించారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

రాష్ట్రాల వారీగా MMR గణాంకాలు (ప్రతి లక్ష సజీవ జననాలకు)

| రాష్ట్రం | 2019-21 | 2020-22 | 2021-23 |
|---|---|---|---|
| భారతదేశం (సగటు) | 93 | 88 | 88 |
| ఆంధ్రప్రదేశ్ | 46 | 47 | 30 |
| తెలంగాణ | 45 | 50 | 59 |
| కేరళ | 20 | 18 | 30 |
| తమిళనాడు | 49 | 38 | 35 |
| కర్ణాటక | 63 | 58 | 68 |


(పీఎంఎస్ఎంఏ) పథకం ద్వారా ప్రతి నెలా 9వ తేదీన గర్భిణులకు నిపుణులైన వైద్యులతో ఉచిత పరీక్షలు అందించారు. సురక్షిత మాతృత్వ ఆశ్వాసన్ (సుమన్) పథకం ద్వారా గర్భిణులకు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించే భరోసా కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రసవ గదులు (లేబర్ రూమ్స్), ప్రసూతి ఆపరేషన్ థియేటర్లలో (మెటెర్నిటీ ఓటీ) వైద్య సేవల నాణ్యతను లక్ష్య పథకం ద్వారా మెరుగుపర్చారు. లేబర్ రూమ్‌లు, ఆపరేషన్ థియేటర్లలో సేవలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంతో ఆసుపత్రి ప్రసవాలే శ్రీరామరక్ష అయ్యాయి.

## విద్యార్థులకు అలర్ట్
## ఏపీ పాలిసెట్ 2026 ఫలితాలు విడుదల




న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు అధికారికంగా విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,63,008 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, అందులో 1,48,950 మంది ఉత్తీర్ణత సాధించారని మంత్రి లోకేష్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా వెల్లడించారు. సుమారు 91.37 శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అవ్వడం విశేషం. ఏప్రిల్ 25న జరిగిన ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు పొందనున్నారు. విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా చూసుకునేందుకు అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఉపయోగించి ఫలితాలను పొందవచ్చు. అధికారిక వెబ్‌సైట్ https://polycetap.ap.gov.in/apssprc.aspx ను సందర్శించి ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

## 'మీ సహకారం అవసరం'
## మోడీకి విజయ్ రిప్లై



న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన టీవీకే అధినేత విజయ్, తన గెలుపుపై స్పందిస్తూ జాతీయ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమిళనాడు సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ఇతర రాజకీయ పార్టీల సమిష్టి సహకారం ఎంతో అవసరమని విజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, కేంద్రంతో కలిసి పనిచేస్తూనే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

విజయ్ ప్రకటించిన కీలక అంశాలు..

ప్రజాసేవలో ఎక్కడా రాజీ పడకుండా, అత్యుత్తమ ప్రమాణాలకు కట్టుబడి ఉంటామని విజయ్ హామీ ఇచ్చారు. పారదర్శకమైన పాలనను అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ఎన్నికలు ముగిశాయని, ఇకపై రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తామని విజయ్ వెల్లడించారు. ప్రతి పౌరుడికీ ఫలాలు అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. తమిళనాడు ప్రజల శ్రేయస్సు తన ప్రథమ ప్రాధాన్యత అని, తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటానని ఆయన పునరుద్ఘాటించారు. మరోవైపు.. విజయ్ విజయం పట్ల దేశవ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఒక కొత్త రాజకీయ పార్టీని పెట్టి, అతి తక్కువ కాలంలోనే అధికారానికి చేరువవ్వడం విజయ్ సాధించిన ఘనతగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అటు ప్రధాని మోడీ, ఇటు రాహుల్ గాంధీ వంటి అగ్రనేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలపడం, దానికి విజయ్ వినమ్రంగా స్పందించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నేనే ముఖ్యమంత్రిని.. రాజీనామా చేసే ప్రసక్తే లేదు: మమతా బెనర్జీ



న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో హైడ్రామా కొనసాగుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోనని ఆమె స్పష్టం చేశారు. తాము ఎన్నికల్లో ఓడిపోలేదని, ప్రజలు తమకే పట్టం కట్టారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సాధారణంగా ఎన్నికల ఫలితాల్లో స్పష్టమైన మెజారిటీ రానప్పుడు లేదా ఓటమి ఎదురైనప్పుడు ముఖ్యమంత్రులు రాజీనామా చేయడం ఆనవాయితీ. అయితే, మమతా బెనర్జీ మాత్రం ఇందుకు భిన్నమైన వైఖరిని అవలంబించారు. "నేను లోక్‌భవన్‌కు వెళ్లి రాజీనామా పత్రాన్ని సమర్పించే ప్రసక్తే లేదు. మేము ఓడిపోలేదు.. గెలిచాం. కాబట్టి రాజీనామా చేయాల్సిన అవసరం నాకు లేదు" అని ఆమె తెగేసి చెప్పారు.

వందకు పైగా సీట్లలో అక్రమాలు..?

ఫలితాల తారుమారుపై మమత తీవ్ర ఆరోపణలు చేశారు. "వందకు పైగా నియోజకవర్గాల్లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యంతో గెలిచారు. కానీ, కౌంటింగ్ సమయంలో అక్రమాలకు పాల్పడి ఫలితాలను తారుమారు చేశారు. మా గెలుపును ఓటమిగా మార్చారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నిష్పక్షపాతంగా వ్యవహరించలేదని మమత మండిపడ్డారు. బీజేపీని గెలిపించడం కోసమే ఈసీ అడ్డదారులు తొక్కిందని, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని ఆమె విమర్శించారు.

న్యాయపోరాటానికి సిద్ధం..

ఎన్నికల సంఘం అక్రమాలకు పాల్పడిందని, దీనిపై తాము వెనక్కి తగ్గబోమని ఆమె హెచ్చరించారు. బీజేపీ కుట్రలను, ఈసీ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బెంగాల్ ప్రజల తీర్పును బీజేపీ దొంగిలించిందని ఆమె ఆరోపించారు. మొత్తానికి, మమతా బెనర్జీ తీసుకున్న ఈ నిర్ణయం బెంగాల్ రాజకీయాల్లో పెనుదుమారాన్ని రేపుతోంది. రాజీనామా చేయనని దీదీ మొండిగా ఉండటంతో, రాబోయే రోజుల్లో రాజ్యాంగ పరమైన సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ ఢిల్లీ!
## పర్యటన వెనుక అసలు ప్లాన్ ఇదేనా?



న్యూస్ డెస్క్, 05 మే (ఇది కద నిజం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం ఢిల్లీ పర్యటనకు వెళ్లబోతున్నారు. మెట్రో ఫేజ్-2 అనుమతుల కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి, సంక్షేమ పనులుకు సంబంధించి వారికి విజ్ఞప్తులు చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలతోనూ ముఖ్యమంత్రి సమావేశం కాబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేరళలో యూడీఎఫ్ ఘన విజయం సాధించింది. ఈ విజయంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం కేరళకు కాబోయే సీఎం ఎవరు అనే చర్చ కాంగ్రెస్ పార్టీలో రకరకాల పేర్లు వినిపిస్తున్నాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు కూడా సీఎం రేస్ లో ప్రధానంగా వినిపిస్తోంది. కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి తాజా ఢిల్లీ పర్యటన ఆసక్తిని రేపుతోంది.

### భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

### సహాయ కార్మిక అధికారి ఎం. యాదయ్య



ఇది కద నిజం,పులుమామిడి: మే డే వేడుకల్లో భాగంగా వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం పులుమామిడి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్ మరియు సంక్షేమ పథకాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ సహాయ కార్మిక అధికారి ఎం. యాదయ్య హాజరై మాట్లాడారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కేవలం 110 రూపాయలు చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలిలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్డు ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉంటుందని, గడువు ముగిసిన తర్వాత ప్రతి ఐదేళ్లకు ఒకసారి 60 రూపాయలు చెల్లించి మీసేవ కేంద్రాల ద్వారా రిన్యువల్ చేసుకోవాలని తెలిపారు. సంక్షేమ కార్డు పొందిన కార్మికులకు చేకూరే ప్రయోజనాలను వివరిస్తూ.. ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల బీమా, సహజ మరణానికి 2 లక్షల రూపాయలు, అలాగే మహిళా కార్మికులకు ప్రసూతి సహాయం మరియు వివాహ కానుక కింద 30,000 రూపాయల ఆర్థిక సాయం అందుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఈ నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతాయని, కావున కార్మికులు ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని కోరారు. గణాంకాలను వెల్లడిస్తూ, జనవరి 1, 2025 నుండి మే 1, 2026 వరకు సుమారు 1,238 మంది కార్మికులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారని, వికారాబాద్ డివిజన్ పరిధిలో మే 5, 2026 నాటికి 25,674 మంది కార్మికులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి జిల్లా కోఆర్డినేటర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ దాన నర్సింహులు, ఉపసర్పంచ్ బి. నాగిరెడ్డి, గ్రామ కార్యదర్శి నితిన్ కుమార్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోటార్‌సైకిల్ అదుపుతప్పి యువకుడు మృతి



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 5: పిట్లం మండలం బోలక్‌పల్లి గ్రామానికి చెందిన కోమంచ శ్రీకాంత్ (30) మోటార్‌సైకిల్ ప్రమాదంలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. శ్రీకాంత్ తన స్నేహితుడు గంగుల సాయిలుతో కలిసి 03-05-2026 ఉదయం పనినిమిత్తం బోలక్‌పల్లి నుంచి పెద్దకొడప్గల్ గ్రామానికి పల్సర్ ఎన్ఎస్ బైక్‌పై వెళ్లారు. పని ముగించుకుని తిరిగి వస్తుండగా చిన్నకొడప్గల్ సబ్‌స్టేషన్ దాటిన తర్వాత సిటీ ఫంక్షన్ హాల్ సమీపంలో అధిక వేగంతో అజాగ్రత్తగా నడపడంతో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న సూచిక బోర్డును ఢీకొంది.

ఈ ప్రమాదంలో శ్రీకాంత్‌కు తలకు తీవ్ర గాయాలు కాగా, వెంటనే బాన్సువాడ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి నిజామాబాద్‌కు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం 5.10 గంటలకు శ్రీకాంత్ మృతి చెందినట్లు సమాచారం. మృతుడి భార్య చామంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పిట్లం ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించి అతివేగంగా వెళ్లకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని ఆయన సూచించారు.

## చిల్లర్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 5: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోనీ చిల్లర్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన పాలకవర్గం సభ్యులు ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. సంఘం అధ్యక్షులుగా ఒంటరి శపథం రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాకూరి వెంకట్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అలాగే పాలకవర్గం సభ్యులు కూడా తమ విధులను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి శేఖర్, రాంరెడ్డి, జొన్న మోహన్ రెడ్డి, బుగుడాల నవీన్, మోహిని, యాదగిరి, ఇమ్రోస్, శివతో పాటు సంఘ సెక్రటరీ, సిబ్బంది, రాజకీయ నాయకులు, రైతులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని, సహకార సంఘ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు.





## సైబర్ నేరాలపై రాజేంద్రనగర్ ఏసీపీ, అత్తాపూర్ సీఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

ఇది కద నిజం, అత్తాపూర్: రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఉద్దేశించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఏసీపీ టి. శ్రీనివాస్, అత్తాపూర్ సీఐ నాగేశ్వర్ రావు నేతృత్వంలో పోలీసులు స్థానిక ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో యువతను, సామాన్యులను టార్గెట్ చేస్తూ సాగుతున్న 'ఆన్‌లైన్ జాబ్ స్కామ్స్' పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఏసీపీ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా యాప్‌లలో వచ్చే నకిలీ పార్ట్-టైమ్ ఉద్యోగాల ఆశ చూపే లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. పోలీసు సిబ్బంది నేరుగా ప్రజల ఇళ్లకు వెళ్లి అవగాహన పత్రాలను పంపిణీ చేస్తూ, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.











### ఓటర్ల జాబితా సవరణ కేంద్రాలను పరిశీలించిన

# యువ నేత రామేశ్వర గౌడ్

ఇది కద నిజం,సికింద్రాబాద్ : సికింద్రాబాద్ నియోజకవర్గంలో ని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్. ఐ. ఆర్). సహాయత కేంద్రాలను బీ. ఆర్. ఎస్. సికింద్రాబాద్ నియోజకవర్గ యువ నేత తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం తో పాటు జంటనగరాల్లో బీ. ఆర్. ఎస్. శ్రేణులు ఉత్సాహంగా వ్యవహరిస్తూ ఓటర్ల జాబితాల్లో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఉండేలా జాగ్రత్తలు పాటించాలని రామేశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్ల ను తొలగిస్తే సహించ బోమని, పార్టీ శ్రేణులు, అధికారులు సమన్వయంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో తమ పార్టీ శ్రేణులు ప్రతి పోలింగ్ బూతు వద్ద పాలనా యంత్రాంగంతో సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని, సమస్యలుంటే నేరుగా తమను గాని సీతాఫలమండీ లోని ఎం. ఎల్. ఏ. కార్యాలయాన్ని గాని సంప్రదించాలని రామేశ్వర గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త రాజా సుందర్ తో పాటు నేతలు పాల్గొన్నారు. శ్రీనివాస్ నగర్, సీతాఫలమండీ, మహమ్మద్ గూడా, చిలకలగూడా, విజయపురి ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సహాయతా శిబిరాలను రామేశ్వర గౌడ్ ఈ సందర్భంగా పరిశీలించారు.

## భార్యను చంపిన భర్త కిరణ్ అరెస్ట్



కడపజిల్లా (ఇది కద నిజం) మే05: ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్ రెడ్డి నగర్ లోభద్రిపల్లె పద్మను ఆమె భర్త బద్రిపల్లి కిరణ్ విషమిచ్చి చంపిన కేసులో భర్తను అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ విభూ కృష్ణ తెలుపుతూ ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నిందితుడి కిరణ్ భార్య లావుగా ఉందని,ఎక్కువ తిండి తింటుందని దానివల్ల చంపినట్లు పోలీసు విచారణలో చెప్పారన్నారు.. కిరణ్ కుఎనిమిదేళ్ల క్రితం వివాహమైందని భద్రిపల్లె కిరణ్ ముద్దనూరులోని వారి మామ ఇంటిలోనే ఉంటున్నాడని,ఏడు సంవత్సరాల కుమార్తె కూడా ఉందన్నారు.భార్యని ఎలాగైనా చంపాలని భావించిన భద్రిపల్లి కిరణ్ నెట్లో సెర్చ్ చేసి 80 వేలు విలువచేసే విషపదార్థాన్ని తెప్పించుకున్నారని తెలిపారు.భార్యను ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్ రెడ్డి నగర్ లోని కిరణ్ తల్లిదండ్రుల ఇంటికి గత నెల 26వ తేదీన తీసుకొచ్చారన్నారు. విషాన్ని 29వ తేదీ రాత్రి భార్యకి విషమిచ్చి,ఆమె పడిపోయాక దిండు అదిమిపట్టి ఊపిరాడకుండాచేశారన్నారు. అతనికేమీ తెలియనట్లు భార్య కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారని వివరించారు.మృతురాలు తండ్రి ముద్దనూరు పట్టణానికి చెందిన బెంగుళూరు రాజకుల్లాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని, పోలీసులు తమదైన శైలిలోలోతైన విచారణ లో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగానిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు అడిషనల్ ఎస్పీ విభూకృష్ణ తెలిపారు.ఈసమావేశంలో వన్ టౌన్ సిఐ కొండారెడ్డి, ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ధాన్యం సేకరణ



నల్లగొండ (ఇది కద నిజం): రబీ ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని, మిల్లుల వద్ద అన్లోడింగ్ పెంచాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లాలోని , చిట్యాల నార్కట్ పల్లి మండలాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం వివరాలు, హమాలీలు, ట్రక్ షీట్లు, మిల్లుల ట్యాగింగ్ చేసిన వాహనాలు, టార్పాలిన్లు, తదితర వివరాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ... ట్యాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం కావాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు డ్రయ్యర్లు, శుభ్రపరిచే విధానాలను ఏర్పాటు చేయాలని అన్నారు.. అవసరమైన చోట అదనపు హమాలీ లు ఏర్పాటు చేసుకొని కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అకాల వర్షాల నుంచి రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు...

## మర్రి కామయ్య 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



చింతపల్లి ,ఇది కద నిజం: మన్యంలో ఆంగ్లేయులపై పోరాడిన యోధుడు, అల్లూరి సీతారామరాజు నీళ్ళు సమకాలికుడు మర్రి కామయ్య 69వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద ఘనంగా నివాళులర్పించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చింతపల్లి, గూడెం మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి కామయ్య విగ్రహానికి పూలమాల వేసి గణనీయంగా నివాళులు అర్పించారు.దఈ సందర్భంగా వంతల సుబ్బారావు మాట్లాడుతూ, బ్రిటిష్ ముఠాదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా దశాబ్దాల పాటు పోరాడిన మర్రి కామయ్య ఆదివాసీ గిరిజనులకు చైతన్యం కలిగించిన మహనీయుడని అన్నారు. శిస్తు కప్పం చెల్లించవద్దని పిలుపునిస్తూ, కొండపోడు పట్టాలతో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న గిరిజనులను సమీకరించి ఆంగ్లేయులపై సాయుధ పోరాటానికి నడిపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయడంతో పాటు, ఆయన చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంతల బాబురావు, సీనియర్ నాయకులు మర్రి మనోహర్, గుంట కోటి, పాంగి కృష్ణ (మాజీ సర్పంచ్, పెదవలస), గూడెం మండలం మర్రి కామయ్య ఆదిమజాతి సేవా సంఘం మండల అధ్యక్షుడు కొర్ర జగన్, మొట్టడం బాలరాజు (మాజీ బ్యాంకు డైరెక్టర్), వంతల సత్యనారాయణ (మాజీ సర్పంచ్), గుంట రాజుబాబు, యువ నాయకులు శ్రీనుబాబు, పాంగి శ్రీనుబాబు, మర్రి రాంబాబు, వంతల రవి, కొర్ర చిన్నారావు, చిన్నబ్బాయి, జీ.మాడుగుల మండల గౌరవ అధ్యక్షుడు తెరవాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలు పంపిణీ చేపట్టాలి




కడపజిల్లా (ఇది కద నిజం) మే05: రాష్ట్ర ప్రభుత్వం జమ్మలమడుగు మండలం, గూడెం చెరువు వద్ద ఉన్న టిడ్కో గృహాలను ప్రజలకు పంపిణీ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరనాల శివ నారాయణ డిమాండ్ చేశారు.మంగళవారం నాడు జమ్మలమడుగు లో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు విలేఖరుల సమావేశం శివనారాయణ మాట్లాడుతూ 2014 లో టీడీపీ ప్రభుత్వం హయాంలో గూడెం చెరువు వద్ద దాదాపు 1400 అప్పుడు కట్టిన ఎన్టీఆర్ గృహాలు ప్రజల వద్ద 500,25000,50000 మూడు రకాలుగా బ్యాంక్ లో డిపాజిట్ కట్టించి ఇళ్లు ఇస్తామని చెప్పారని తర్వాత 2019 ప్రభుత్వం మారిన తరవాత టిడ్కో పేరుతో ఇస్తామని ఐదు సంవత్సరాలుగా ప్రజలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.తరవాత మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ ప్రజలకు టిడ్కో గృహాల పంపిణీ ప్రజలకు జరగలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా కూడా ప్రజలకు టిడ్కో గృహాలు ఇస్తామని చెప్పారన్నారు.ఇళ్లు లేని వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని, కనుక ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి టిడ్కో గృహాలను ప్రజలకు పంపిణీ చేపట్టాలని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రామకృష్ణ,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో 22 మోటర్లు స్వాధీనం



కొండాపూర్ మే 5:(ఇది కద నిజం): మంగళవారం తెల్లవారుజామున కొండాపూర్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి .. హెచ్ ఎమ్ డి ఎ అధికారులు ... అక్రమంగా నీటి పైపులకు మోటర్లు అమర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఉదయం 6:30 నుండి 8:30 గంటల మధ్య ఆనంద్‌నగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన విజిలెన్స్ డ్రైవ్‌లో మొత్తం 22 అక్రమ మోటర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

అధికారుల వివరాల ప్రకారం, నీటి సరఫరా సమయంలో అదనపు నీరు లాగేందుకు కొందరు వినియోగదారులు పైపులకు నేరుగా మోటర్లు అమర్చడం వల్ల ఇతరులకు సరఫరా అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

నీటి ట్యాపులు, పైపులైన్‌లకు నేరుగా మోటర్లు అమర్చడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే కఠినంగా వ్యవహరిస్తామని, మోటర్లు స్వాధీనం చేయడంతో పాటు 5,000 జరిమానా విధించి చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నీటి ఒత్తిడి తక్కువగా ఉండటం లేదా సరఫరా సమస్యలు ఉంటే స్థానిక మేనేజర్, డీజీఎం, జీఎంను సంప్రదించాలన్నారు. అలాగే వాటర్ బోర్డు కస్టమర్ కేర్ నంబర్ 155313కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును తక్షణమే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

నగరవ్యాప్తంగా ఇలాంటి అక్రమ చర్యలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, ప్రజలు సహకరించాలని అధికార యంత్రాంగం కోరింది.

# సినిమా న్యూస్

## ఓటీటీలోకి రాబోతున్న 'పాపం ప్రతాప్'


టాలీవుడ్‌లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టి, ఇప్పుడు హీరోగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు తిరువీర్. వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తున్న ఆయన, తాజాగా నటించిన విలేజ్ డ్రామా 'పాపం ప్రతాప్'. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయం సాధించకపోయినప్పటికీ, చూసిన ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది. ముఖ్యంగా కొన్ని సన్నివేశాలు సినీ ప్రియుల కళ్లలో నీళ్లు తెప్పించాయని సోషల్ మీడియాలో టాక్ నడిచింది. దర్శకుడు ఎస్.సి. దుర్గా నగేష్ తెరకెక్కించిన ఈ చిత్రం పక్కా గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. తిరువీర్‌కు జంటగా పాయల్ రాధాకృష్ణ నటించగా, వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, నటన సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. మిత్రవింద సినిమాస్ నిర్మించిన ఈ చిత్రానికి కె.ఎమ్. రాధాకృష్ణన్ అందించిన సంగీతం కథలోని ఫీల్‌ను మరింత ఎలివేట్ చేసింది. ఏప్రిల్ 17న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా, విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ కలెక్షన్ల పరంగా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్ అయిన వారి కోసం ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ వచ్చేసింది. 'పాపం ప్రతాప్' డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ 'ఈటీవీ విన్' సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా మే 7 నుంచి స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రాబోతోంది. గ్రామీణ నేపథ్యం ఉన్న ఎమోషనల్ కథలను ఇష్టపడే వారికి ఈ సినిమా ఒక మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. తిరువీర్ నటనలోని సహజత్వం, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు ఈ సినిమాను ఓటీటీలో చూసే ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటాయని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి థియేటర్లలో మిస్ అయిన ఈ హార్ట్ టచింగ్ విలేజ్ డ్రామాను మీ ఇంట్లోనే కూర్చుని మే 7 నుంచి చూసి ఎంజాయ్ చేయండి.

## నా మీద కుట్రలు జరిగాయి



ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్, తనదైన శైలిలో ప్రేమకథలను, యాక్షన్ చిత్రాలను తెరకెక్కించి సినీ ఇండస్ట్రీలో ఒక ప్రత్యేక ముద్ర వేశారు. ప్రస్తుతం ఆయన నటుడిగా కూడా వరుస విజయాలు అందుకుంటున్నారు. ఇటీవల ఆయన నటించిన 'యుఫోరియా' చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ సాధించడంతో నటుడిగా ఆయన రేంజ్ పెరిగింది. అయితే, దర్శకుడిగా మాత్రం గౌతమ్ మీనన్ గత కొన్నేళ్లుగా తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విక్రమ్ హీరోగా ఆయన తెరకెక్కించిన 'ధృవ నక్షత్రం' విడుదల కాకపోవడం ఆయన కెరీర్‌పై పెద్ద ప్రభావం చూపింది. 2017లో ప్రారంభమైన 'ధృవ నక్షత్రం' చిత్రం ఆర్థిక సమస్యల కారణంగా ఇన్నేళ్లుగా విడుదల నోచుకోలేదు. ఈ వివాదం చివరకు కోర్టుకు చేరింది. అయితే, ఎట్టకేలకు గత వారం ఈ కేసులో గౌతమ్ మీనన్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఈ చిత్రాన్ని దాదాపు 9 ఏళ్ల నిరీక్షణ తర్వాత మే 27న విడుదల చేయడానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ క్రమంలో జరిగిన ప్రమోషన్లలో గౌతమ్ మీనన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. చాలా ఎమోషనల్ అవుతూ గౌతమ్ మీనన్ ఇలా అన్నారు: "చాలామంది ఈ సినిమా విడుదలను అడ్డుకోవాలని కుట్రలు పన్నారు. కేవలం సినిమాను మాత్రమే కాదు, నా ఎదుగుదలను ఓర్వలేక నా కెరీర్‌ను కూడా నాశనం చేయాలని చూశారు. కానీ న్యాయస్థానం నాకు అండగా నిలిచింది. ఈ చారిత్రాత్మక తీర్పు భవిష్యత్తులో ఎంతోమంది ఫిలిం మేకర్స్‌కు ధైర్యాన్నిస్తుంది." అని అన్నారు. ఇక తనపై కుట్ర పన్నిన వారికి హెచ్చరిక జారీ చేస్తూ, "నన్ను ఆపడం మీ తరం కాదు" అని ఆయన కుండబద్దలు కొట్టారు. గౌతమ్ మీనన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక సున్నితమైన మనస్తత్వం ఉన్న దర్శకుడు ఇంత తీవ్రంగా స్పందించడంతో, అసలు ఆయన కెరీర్‌ను నాశనం చేయాలని చూసింది ఎవరు? ఆయనతో వివాదం ఉన్న ఆ వ్యక్తులు ఎవరు? అనే చర్చ మొదలైంది. సినిమా ఇండస్ట్రీలో ఆయన ఎదుగుదలను అడ్డుకోవాల్సిన అవసరం ఎవరికి ఉందంటూ అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గౌతమ్ మీనన్ 'ధృవ నక్షత్రం'తో మళ్ళీ ఫామ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

## విశ్వంభర నుండి కీరవాణి ఔట్




మల్లిడి వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న భారీ చిత్రం 'విశ్వంభర'. యూవీ క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉండగా విఎఫెక్స్ కారణంగా సంవత్సరాల తరబడి వాయిదా పడుతూ వస్తోంది. ఈ సినిమాకు సంబంధించి ఓ న్యూస్ టాలీవుడ్ సర్కిల్స్ లో హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమాకు ఇప్పటివరకు ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించే బాధ్యతను మరో సంగీత దర్శకుడు హరి గౌరకు అప్పగించినట్లు తెలుస్తోంది.

ఈ చిత్రంలో పాటలకు ఎం.ఎం. కీరవాణి మ్యూజిక్ అందించగా నేపథ్య సంగీతం విషయంలో మరింత కొత్తదనం కోసం ఆ బాధ్యతను హరి గౌరకు అప్పగించింది. ఇప్పటికే హరి గౌర 'విశ్వంభర' చిత్రానికి సంబంధించిన ఆర్.ఆర్ పనులను కూడా ప్రారంభించినట్లు సమాచారం సంగీత దర్శకుడు హరి గౌర ఇప్పటికే 'హనుమాన్' వంటి బ్లాక్ బస్టర్ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించి అందరి దృష్టిని ఆకర్షించారు. అలాగే 'మిరాయ్' కూడా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. 'విశ్వంభర' వంటి సోషియో ఫాంటసీ చిత్రానికి తనదైన శైలిలో పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తారని మెగా అభిమానులు ఆశిస్తున్నారు. వాస్తవంగా సోషియో ఫాంటసీ సినిమాలకు సంగీతం అందించడంలో కీరవాణికి మంచి అనుభవం ఉంది. కానీ విశ్వంభర మేకర్స్ గౌరహరిని రంగంలోకి దింపుతున్నారు. అయితే రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి మ్యూజిక్ పనుల్లో కీరవాణి బిజిగా ఉండడం వలన విశ్వంభర బాక్గ్రౌండ్ కోసం గౌర హరిని తీసుకున్నారనే టాక్ కూడా వినిపిస్తోంది.






## రోడ్డు ప్రమాదంలో ప్రముఖ నిర్మాత దుర్మరణం..!



దక్షిణాది సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత, నటుడు జీవా తండ్రి ఆర్‌బీ చౌదరీ దుర్మరణం చెందారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను బలంగా ఢీకొట్టిన ఘటనలో ఆర్‌బీ చౌదరీ మృతి చెందారు. అక్కడ ఒక పెళ్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం.

దక్షిణాది చిత్రసీమలో సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పలు చిత్రాలను నిర్మించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆర్‌బీ చౌదరీ మరణవార్తతో సినీలోకం విషాదంలో మునిగిపోయింది. చౌదరీ అంత్యక్రియలు చెన్నైలో జరుగనున్నాయి. ఆయనకు భార్య మహ్జబీన్‌తో పాటు, జీవా, రమేశ్, అశోక్.. ముగ్గురు కుమారులున్నారు.

సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై 'నట్టమయి', 'థుల్లథా మనముమ్ థుల్లుమ్', 'సూర్యవంశం' వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన ఆయన.. ఫాహద్ ఫాజిల్, వడివేలుతో 98వ చిత్రంగా 'మారీసన్' రూపొందించారు. నటుడు విశాల్ దర్శకత్వంలో మగుదమ్ అనే సినిమాను నిర్మించారు కూడా. కానీ, ఇంతలోనే ఆర్‌బీ చౌదరీని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు వెంటాడింది. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఎన్నో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ఆయన మరనం పట్ల సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో రాజా, నిన్నే ప్రేమిస్తా, సంక్రాంతి, నువ్వు వస్తావని, సుస్వాగతం, శివరామరాజు, రచ్చ, వంటి చిత్రాలను ఆర్‌బీ చౌదరీ నిర్మించారు.

## 'ఫౌజీ' షూటింగ్‌లో విషాదం

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ఫౌజీ' షూటింగ్‌లో విషాదం చోటుచేసుకుంది. సినిమా షూటింగ్ వెళ్తున్న యూనిట్ సభ్యుల కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట వద్ద జరిగిన ఈ దుర్ఘటనలో ఒకరు మృతిచెందగా.. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న ఈ పీరియాడిక్ వార్ డ్రామా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. ఇవాళ ఉదయం స్టాఫ్ షూటింగ్ వెళ్తుండగా.. తూప్రాన్‌పేట్ వద్ద కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి చేర్చారు.

యూనిట్‌లో విషాద ఛాయలు..

సినిమా షూటింగ్ ఉత్సాహంగా జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో 'ఫౌజీ' చిత్ర యూనిట్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. మృతుడి కుటుంబ సభ్యులకు చిత్ర బృందం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది. ప్రస్తుతం పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.